
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 30, డిసెంబర్ 2024 8 పేజీలు

# కొత్తగూడెం మదర్సాలో ఇల్లందుకు చెందిన విద్యార్థి అదృశ్యం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) :** ఇల్లందు పట్టణానికి చెందిన ఎండి అఖిల్ కుమారుడు ఎండి ముషారఫ్ అదృశమయ్యాడని ఇల్లందు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కొత్తగూడెం మదర్స్ ఫాలో చదువుతున్న ఈ విద్యార్థి శనివారం ఇంటి నుండి బయలుదేరి వెళ్లారని, మదర్సకు చేరలేదని ఈ మేరకు తండ్రి ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు ఇల్లందు సిఐ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

- ఆగని అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాలకు నోటీసులతో సరి!
- తూతూమంత్రంగా స్పెషల్ ఆఫీసర్ల పాలన

# నిబంధనలతో మాకేంటి



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** నిబంధనలతో మాకేంటి అంటూ మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి కూతవేటు దూరంలో అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా జరుపుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం సదరు అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేసి చేతులు దులుపుకోవడంతో మళ్లీ యధావిధిగా నిర్మాణాలు జరుగుతున్నాయని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.స్పెషల్ ఆఫీసర్ల పాలన అమల్లో ఉన్న తల్లాడలో మాత్రం అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం సెక్షన్ 113,114 కింద జారీచేసిన అక్రమ నిర్మాణ నోటీసులు అభాసుపాలవుతున్నాయి. పంచాయతీ సిబ్బంది అక్రమ నిర్మాణాలు జరిగే చోటుకి వెళ్లి సదరు నిర్మాణానికి సంబంధించిన యజమానికి,సంబందీకులకు పంచాయతీ సిబ్బంది నోటీసులు ఇచ్చిన,వారు వెళ్లగానే యజమానులు నోటీసులను పక్కన పడేసి నిర్మాణాలను కొనసాగిస్తున్నారు.గత కొంతకాలంగా మండల కేంద్రంలో ఎన్నో అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చినా ఫలితం శూన్యమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.దీన్ని బట్టిచూస్తే తల్లాడలో స్పెషల్ ఆఫీసర్ల పాలన తూతూమంత్రంగా జరుగుతుందని,ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కఠినంగా వ్యవహరించాలనిమండల ప్రజలు కోరుతున్నారు.




# ఐక్యతతో పరిశ్రమను కాపాడుకుందాం...

గ్రానైట్ రంగానికి చేయూతనివ్వాలి

గాయత్రి గ్రానైట్స్ అధినేత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

7లో



# మహిళా శక్తి భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

పాల్గొన్న కొత్వాల

2వ పేజీలో...

# క్షుద్ర పూజల కలకలం



శాస్త్రీయతకు తిలోదకాలు..

సంక్షోభంలోనూ మూఢత్వం'

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు దీటుగా దూసుకెళ్తున్న భారత్‌లో ఇప్పటికీ అనేక రూపాలలో మూఢనమ్మకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. మానవుడికి, ప్రకృతికి మధ్య జరిగిన ఘర్షణ నుంచి పుట్టినదే సైన్స్. ఇది గొప్ప వైజ్ఞానిక విప్లవానికి బీజం వేసిందనడంలో సందేహం లేదు.విజ్ఞాన శాస్త్ర ఫలాలను అందిపుచ్చుకొన్న భారత్.. అభివృద్ధిలో ప్రపంచ దేశాలకు దీటుగా సాగుతున్నా.. ఇప్పటికీ అనేక రూపాల్లో మూఢ నమ్మకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.ఇవి ఆచరణలో నిరూపితం కాని అశాస్త్రీయ విశ్వాసాలు.విజ్ఞానశాస్త్ర పరంగా ఎంతో పురోగతి సాధించినా నేటికీ నిమ్మకాయలు,మిరపకాయలు, పసుపు, కుంకుమ లాంటివి కనిపిస్తే కొంతమంది ఉలిక్కిపడుతుంటారు.

వివరాలు 2లో..



# ఘనంగా బరిగెల సాయిలు 6 వ వర్ధంతి

మరణించినా ప్రజల హృదయాల్లో నిలిచిఉండేది కమ్యూనిస్టులే

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

3వ పేజీలో...

# ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సెలెక్ట్ చేసి పంపిన 39 మందిలో అర్హత గల ఏజెన్సీలకికే టీ పీ ఎస్ పాండ్ యాష్ సేల్ ఆర్డర్ ఇవ్వాలి

## గిరిజన కాంట్రాక్టర్ల డిమాండ్



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) :** పాల్వంచ ప్రెస్ క్లబ్ లో జరిగిన గిరిజన కాంట్రాక్టర్ ల ప్రెస్ మీట్ కార్యక్రమం లో గిరిజన కాంట్రాక్టర్ లు అయిన భట్టు వీరన్న, మాట్లాడుతూ "ఐటీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి కేవలం 11ఏజెన్సీ లని సెలక్ట్ చేసి కే టీ పీ ఎస్ పాండ్ యాష్ ట్రాన్స్పోర్ట్ లో అవకాశం కల్పించవలసి ఉన్నప్పటికీ గిరిజన యువత కి ఎక్కువ మంది కి ఉపాధి అవకాశం కల్పించి వారికి న్యాయం చేయాలని మంచి దృక్పథం తో 39ఏజెన్సీ లని సెలక్ట్ చేసి టీజీ జెన్కో యాజమాన్యం వారికి పంపారని వారిలో చాలా ఏజెన్సీ లకి జీ ఎస్ టీ, పాన్, పని అనుభవం, బ్యాంకు సాలావెన్సీ సర్టిఫికెట్ లేని ఏజెన్సీ లని సెలక్ట్ చేయడం మరియు ముఖ్యం గా కే పి జగన్నాధపురం గ్రామానికి చెందిన ధర్మాసోత్ రాజగోపాల్ కాంట్రాక్టర్ అనే ఏజెన్సీ సెలెక్ట్ చేయడం వలన అతని ఏజన్సీ కేటీ పీ ఎస్ యాష్ పాండ్ ఎఫెక్ట్ లోకి రాని కారణం వలన కొంతమంది కోర్టు ని ఆశ్రయించారని గిరిజనుల మధ్య గతంలో ధర్మాషోత్ చందర్ అనే ఒక నాన్ లోకల్ కాంట్రాక్టర్ వారి అ వ ా య ్ ం క ్ తా ్ వ న్ని అడ్డుపెట్టుకొని సుమారు నెల రోజులు ధర్నాలు చేయించి కేవలం అతని స్వార్థం కోసం అమాయక గిరిజన ఏజెన్సీ లను మోసం చేసాడని అసలు కేటీ పీ ఎస్ యాష్ కి ఎటువంటి సంబంధం లేని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, గిరిజన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసి వారిని కించపరిచే మాటలు చెప్పారని ఇదంతా కేవలం తనకి ఆర్డర్ రావడం కోసం అమాయక గిరిజన ఏజెన్సీ వారిని అడ్డుపెట్టుకొని ఆడిన ఒక నాటకం అని అది మేము లేట్ గా గ్రహించామని ఇకనైనా టీజీ జెన్కో , కేటీ పీ ఎస్ యాజమాన్యం, ఐటీ డీ ఏ ప్రాజెక్ట్ అధికారి 39 మందిలో అనర్హులు ని తొలిగించి ని జమైన మా లాంటి వారికి కేటీ పీ ఎస్ పాండ్ యాష్ లో అవకాశం కల్పించి న్యాయం చేయాలి అని కోరారు.

# మహిళా శక్తి భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** పాల్వంచ మున్సిపాలిటీ ఆవరణలో జరిగిన మహిళాశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తోపాటు కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సత్యసాయి స్వయం సహాయక బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటీన్ ను శనివారం కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలన్నారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం స్వయం సహాయక బృందాలకు క్యాంటీన్ లు




ఏర్పాటు చేసి ప్రత్సాహిస్తున్నదని కొత్వాల అన్నారు.

# పుట్ బాల్ టోర్నమెంట్ విజేత ఇల్లందు





## ద్వితీయ విజేత చర్ల




**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** గత రెండు రోజులుగా పాల్వంచలోని కేటీపీఎస్ విద్యుత్ కళాభారతి గ్రౌండ్ లో వాసు– హర్ష మెమోరియల్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆహ్వాన ఫుట్ బాల్ టోర్నమెంట్లో ప్రధమ బహుమతి ఇల్లందుకు చెందిన టీం విజయం సాధించింది. ద్వితీయ విజేతగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల టీం విజయం సాధించింది. అనంతరం కళాభారతి వేదికపై జరిగిన బహుమతి ప్రధాన ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కేటీపీఎస్ ఏడవ దశ సి ఈ వెంకటేశ్వరరావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు జిల్లాల స్థాయిలో రెండు రోజులపాటు జరిగిన టోర్నమెంట్లో పాల్గొన్న క్రీడాకారులు అందరికీ అభినందనలు తెలిపారు. క్రీడలు పోటీతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని క్రీడాకారులు తమ ప్రతిభ నైపుణ్యాలను ప్రదర్శించి భవిష్యత్తులో అనేక ఆటుపోటలను ఎదుర్కొనేం దుకు ఈ క్రీడా పోటీలు ఎంతో ఉపయోగ పడతాయని అన్నారు. కేటీపీఎస్ ఏడవదశ స్పోర్ట్స్ సెక్రటరీ మహేష్ వాసు, హర్ష మెమోరియల్ ఫ్రెండ్స్ ప్రవీణ్, సంజయ్, కచ్చా రామకృష్ణ తదితర మిత్ర బృందం సభ్యులంతా పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి మూడు రోజుల శిక్ష విధించిన న్యాయమూర్తి

**ఖమ్మం మేజర్ న్యూస్ :** డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడిన మందుబాబులకు ఖమ్మం స్పెషల్ జ్యుడీషయల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మూడు రోజులు శిక్ష విధించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా రోడ్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ....మద్యం మత్తులో పట్టుబడిన వారిపై న్యాయస్థానాల్లో ఛార్జ్షీట్లు దాఖలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల మద్యం సేవిస్తూ తనిఖీల్లో పట్టుబడిన నగరానికి చెందిన ఆటో డ్రైవర్ కు మూడు రోజులు శిక్ష విధించడంతో పాటు మరికొందరి రెండు వేల నుండి మూడు వేల వరకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య భారీగా పెరుగుతోందని, ఒక్కరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపుతోందని అన్నారు. కొన్నిసార్లు మనం కరెక్టుగానే వెళ్తున్నా, అవతలి వారి నిర్లక్ష్యం మన ప్రాణాలను హరిస్తోందని, అయితే ఎక్కువ కేసుల్లో ప్రమాదాలకు మద్యం మత్తే కారణం అవుతున్నాయని అన్నారు. మందేసి రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని అన్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిని జూలూరుపాడు పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.సబ్ ఇన్స్పెక్టర్ రవి కథనం ప్రకారం 28వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటల సమయంలో చంద్రుగొండ క్రాస్ రోడ్ వద్ద హెడ్ కానిస్టేబుల్ దయానందం,బ్లూ కోట్స్ సిబ్బంది విజిబుల్ పోలీసింగ్ విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి తన ఆటోను గుండెపుడి వైపు నుండి చంద్రుగొండ క్రాస్ రోడ్ వైపునకు మితిమీరిన వేగంతో నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వస్తుంన్నాడని,ఆటోను ఆపేందుకు హెడ్ కానిస్టేబుల్ ప్రయత్నించగా, పోలీసు సిబ్బందిని చూసి ఆటో మరింత వేగంతో వెళ్లాడని తెలిపారు.ఆటోను వెంబడించి పట్టుకొనగా,అ వ్యక్తి పోలీసు సిబ్బందితో దురుసుగా ప్రవర్తించి,ఆటో ఆపే హక్కు మీకు ఎవరు ఇచ్చారురా అంటూ ఏకవచనంతొ మాట్లాడుతూ పోలీసులను నెట్టివేసే ప్రయత్నం చేసాడని,వ్యక్తిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా ఏన్కూరు మండలం బద్రు తండా కు చెందిన ఆటో డ్రైవరు బాదావత్ కామేష్ గా తెలిపాడని,హెడ్ కానిస్టేబుల్ దయానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని ఎస్సై రవి పేర్కొన్నారు.చట్టాన్ని అతిక్రమించి పోలీస్ సిబ్బంది ని ఇబ్బందులకు గురి చేసినా,పోలీసు విధులకు ఆటంకం కలిగించినా,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై రవి మండల ప్రజలకు తెలియచేసారు.

# క్షుద్ర పూజల కలకలం

మొదటి పేజీ తరువాయి

బాణామతి, చేతబడి, దయ్యాలు, భూతాలు, మంత్రాలు వంటి రకరకాల అంధవిశ్వాసాలు పెరుగుతున్నాయి. నరబలులు, జంతుబలులను ఆచరిస్తున్నారు. మెజారిటీ గ్రామీణ,పట్టణ పేద కుటుంబాలతోపాటు విద్యావంతులు సైతం వీటి బారిన పడి మోసపోతున్నారు.ఇవి మానసిక రుగ్మతలకు దారి తీస్తున్నాయి. ఈ ఆధునిక కాలంలో సైతం ఇలాంటి వ్యవహారాలు కొనసాగడం ఆందోళన కలిగించే విషయం.గ్రామీణ ప్రాంతాల్లో మూఢ విశ్వాసాల తీవ్రత పెరుగుతున్న కొద్దీ మంత్రగాళ్ల నెపంతో అనుమానితులను అమాన వీయంగా వేధించడం, క్రూరంగా చంపడం వంటి సంఘటనలు పెరిగిపోతు న్నాయి. ఇవి శాంతి భద్రతలు,ప్రజారోగ్యానికి పెను సవాలుగా నిలుస్తున్నాయి. వివరాలలోకి వెళ్తే మండల పరిధిలోని పాత మిట్టపల్లి నుంచి నారయ్య బంజర వెళ్లే దారిలో రోడ్డుపై క్షుద్ర పూజలు కలకలం రేపాయి.క్షుద్ర పూజలు జరిగిన చోట నిమ్మకాయలు,పసుపు–కుంకుమ,తినుబండారాలు,మల్లె పూలు,ముగ్గులు, వేసి ఉన్నాయి.శనివారం అర్ధరాత్రి సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.ప్రజలు సంచరించే మార్గమధ్యలో ఇలా క్షుద్ర పూజలు చేయడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.రోజురోజుకు మండలంలోని కొన్ని గ్రామాలలో క్షుద్ర పూజలు జరుగుతూ ఉండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు రాత్రి సమయాలలో బయటకు రావడానికి భయపడుతున్నారు. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి ప్రజల్లో మూఢనమ్మకాలపై అవగాహన కల్పించి మానసిక రుగ్మతలను దూరం చేసే విధంగా ప్రయత్నం చేయడమే కాకుండా,అంధ విశ్వాసాలతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# 28వ డివిజన్‌లో ఉచిత కంటి పరీక్షలు





**ఖమ్మం మేజర్ న్యూస్ :** ఖమ్మం మూడవ పట్టణం 28వ డివిజన్ నందు ఆదివారం నిర్వాహకులు కొల్లి విద్యాసాగర్ , పోతుల నరసింహారావు , సారంగుల రమణ ల ఆధ్వర్యంలో శరత్ మాక్సవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు . సుమారుగా 300 మంది దాకా పాల్గొని ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఉపయోగించుకుని విజయవంతం చేశారు . అవసరమైన వాళ్లకి ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తామన్నారు . 20 మందికి కంటిలో చెడు మాంసం పెరగడంతో వారికి తెల్ల రేషన్ కార్డు ద్వారా కంటి ఆపరేషన్ చేస్తామని ఆసుపత్రి బృందం కో ఆర్డినేటర్ బి.విక్రమ్ సింగ్ , ఆప్టోమెట్రిస్ట్ డాక్టర్ ప్రశాంత , కౌన్సిలింగ్ డాక్టర్ శ్రీకాంత్ , సహాయకుడు ఎస్.కె ఖాజాపాషా తెలియజేశారు .

సూర్య www.suryaa.com

సోమవారం 30, డిసెంబర్ 2024

## విరమణ అనంతరం ఉద్యోగులు జీవితాన్ని ఆనందంగా గడపాలి

### ఏరియా జీఎం వీ. కృష్ణయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** సెక్యూరిటీ డిపార్టుమెంటు నందు విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న బి.రాందాస్, కే.సుందర్, జి.వెంకటేశ్వర్లు సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఏరియా జీఎం వి. కృష్ణయ్య కోరారు. తమ విధి నిర్వహణలో కంపెనీ ఆస్తులను కాపాడి పలువురి మన్నలనను పొందిన సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారి సేవలు మరువలేనివని ఆయన అన్నారు. అనంతరం కృష్ణయ్య వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఆఫీస్ సూపర్డెంట్ రామకృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు, యం.డి.అన్వర్ ఇతర అధికారులలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వారివారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

## మన్మోహన్ సింగ్ జీవితం భావితరాలకు ఆదర్శం



**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ )-** ప్రముఖ ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూ ఘర్ అధ్యక్షులు నయీమ్ ఖురేషి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు మాజీ ప్రధాని పి వీ నరసింహారావు క్యాబినెట్‌లో ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఒక ఆర్థికవేత్తగా, రిజర్వు బ్యాంక్ గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాహ్‌ను ప్రార్థిస్తూ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

### కార్పొరేషన్ పేరుతో కాలయాపన సరైంది కాదు

### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )-** పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తనను గెలిపిస్తే పాల్వంచ మున్సిపల్ ఎన్నికలు జరిపిస్తాని హామీ ఇచ్చారని గెలిచి సంవత్సరం గడిచినా ఎన్నికలు నిర్వహించకుండా కార్పొరేషన్ చేస్తామంటూ కాలయాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికలతో పాటు పాల్వంచ మున్సిపాలిటీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని కోరారు.గ్రేట్ 2 మున్సిపాలిటీగా ఉన్నా ఎన్నికలు నిర్వహించకపోకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.పక్కనే ఉన్న కొత్తగూడెం మున్సిపాలిటీలో వేరే పార్టీ నాయకులను ప్రజా ప్రతినిధులను కౌన్సిలర్ టిక్కెట్లు ఇస్తామని పార్టీలో చేర్చుకుంటూ మరోపక్క కార్పొరేషన్ అనడం ఎవరిని మభ్యపెట్టడానికి ప్రశ్నించారు!!??.ప్రభుత్వం వెంటనే స్పందించి పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో లిచెనిగరపు నిరంజన్ కుమార్,వినుకొండ రంజిత్,త్రివేణి,ఖలీల్,విన్ను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బరిగెల సాయిలు 6 వ వర్ధంతి

### మరణించినా ప్రజల హృదయాల్లో నిలిచిఉండేది కమ్యూనిస్టులే

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అజరామరమైన పోరాటాలు సాగించి అమరులైన కమ్యూనిస్టులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉంటారని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.పెత్తందారుల కబంధహస్తాల్లో నలుగుతూ పెట్టుబడిదారుల కుహన కుట్రలకు బలవుతున్న నిర్భాగ్యుల వెంట ఎప్పుడు ఎర్రజెండా ఉంటుందని కార్మిక శ్రామిక హక్కుల సాధన కోసం నిరంతరం పని చేస్తూ 100 సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో కమ్యూనిస్టు పార్టీ చాలామంది యోధుల్ని కోల్పోవడం దురదృష్టకరమని అందులో బరిగెల సాయిలు ఒకరని ఆవేదన వ్యక్తం చేశారు, తనకు అత్యంత అభిమాన పాత్రుడైన మిత్రుడు సాయిలుతో అనేక ఉద్యమంలో పాల్గొన్నామని కార్మిక రంగంలో సాయిలు చేసిన కృషి అజరామరమైంది అని కొనియాడారు, వారి వారసులుగా ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాటానికి సిద్ధమవులని పిలుపునిచ్చారు, డిసెంబర్ 29 ఆదివారం రోజున సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం లో బరిగెల సాయిలు, 6వ వర్ధంతి సందర్భంగా వారు స్థూపం వద్ద సాయిలుకు ఘన నివాళి అర్పించారు, వారితోపాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ఈ సందర్భంగా మాట్లాడుతూ బరిగెల సాయిలు సేవలు భారత కమ్యూనిస్టు పార్టీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మరవలేమని,అనతి కాలంలోనే మంచి నాయకులను కమ్యూనిస్టు పార్టీ కోల్పోవడం దురదృష్టకరమనిభారత కమయునిస్టు పార్టీకి తీరని లోటుగా భావిస్తూ, అమరుల ఆశయ సాధన కోసం మరింత కృషి చేయాలని వారు కోరారు బరిగెల సాయిలు సతీమణి సిపిఐ మహిళా సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగల సంపూర్ణ, సిపిఐ యువజన సంగం జిల్లా సహాయ కార్యదర్శి నాయకుడు బరిగెల భూపేష్, కుమార్తె పద్మలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమాలయ్య ,మునిగడప పద్మ, వెంకటేశ్వర్లు , భూక్యా శ్రీనివాస్, మాటేడు గోపాల్, మాతంగి లింగయ్య, ఎస్.కె..ఫహీం , ఖయ్యూం , మర్రి గోపికృష్ణ, గోపి, షేక్ జలీల్, గురు మూర్తి , ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్, కుమ్మరి మధు,అశోక్, కుమార్, ఉర్సు శ్రావణ్, దిలీప్,ఈ. రామస్వామి, సిహెచ్ సారంగపాణి, కొరిమి సురేష్, మహిళా సమైక్య జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కె రత్నకుమారి, ఎం ధనలక్ష్మి,షేక్ షాహిన్ , మద్దెల విజయలక్ష్మి, మెహబూబీ, దళిత సంఘాల నాయకులు కొత్తూరు మదనయ్య, కూరగాయల శ్రీనివాస్ ,ఐ శంకర్, ఇల్లందుల పోచయ్య, చాట్ల రామారావు, బరిగెల స్వామి,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు

### లక్ష్మి చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నేత లకావత్ గిరిబాబు ను ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాత మధు పరామర్శించారు.ఇటీవల గిరిబాబు తల్లి లకావత్ లక్ష్మీ అనారోగ్యంతో మరణించారు.ఎమ్మెల్సీ మధు మాచినేనిపేట తండా లోని గిరిబాబు నివాసానికి వెళ్లి లకావత్ లక్ష్మీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ పెద్దను కోల్పోయిన గిరిబాబు కుటుంబ సభ్యులకు ప్రగాఢ కానుభూతిని తెలిపి,మనోధైర్యంతో ఉండాలని కోరారు.ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు యల్లంకి సత్యనారాయణ,మాజీ సొసైటీ చైర్మన్ పోలుదాసు కృష్ణమూర్తి,దుద్దుకూరి కృష్ణప్రసాద్,యదలపల్లి వీరభద్రం,మాజీ జడ్పీటీసీ భూక్య కళావతి,సేవా,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చావా వెంకట రామారావు,సొసైటీ డైరెక్టర్లు సిరంశెట్టి రామారావు,లకావత్ హేమ్లు,భూక్యా జవహర్లాల్ మాజీ సర్పంచులు భూక్య రాములు,తాళ్లూరు రామారావు, ఇల్లంగి తిరపతి,మద్దిన్ని చౌదరి,గుర్రం నవీన్,భూక్యా దేవిలాల్,లచ్చిరామ్,హరిలాల్, మద్దిశెట్టి ప్రకాష్ తదితరుల పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులు విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** బీఆర్ఎస్వి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో జరిగిన పాల్వంచ పట్టణ కమిటీ సమావేశంలో అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని విద్యార్థులు చనిపోతున్నా పట్టించుకోవటం లేదని విమర్శించారు. విద్యార్థులకు సంబంధించి ప్రభుత్వం అన్ని విషయాల్లో ఫెయిల్ అయిందని ఇప్పటి వరకు విద్యార్థులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని తక్షణమే మెస్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్లో కూడా విద్యాశాఖకు పెద్దగా కేటాయించింది ఏమీ లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలల్లో అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవట్లేదని ఇకనైనా విద్యార్థులు విద్యాశాఖ పట్ల ప్రభుత్వం దృష్టి సారించాలన్నారు. ప్రతి విద్యార్థికి అండగా ఉంటామని రాబోయే రోజుల్లో విద్యార్థుల తరపున పోరాడుతామని అవసరమైతే ఉద్యమాలు దీక్షలు కూడా చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల్, దీపక్, మెహతాబ్, సోను మీరావలి, ముసమీర్, సలీం, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతొ దెబ్బెందుల పద్మ అకాల మరణం

### పార్థివ దేహానికి నివాళులర్పించిన లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** వెంగన్నపాలెం గ్రామంలో ఎస్సీ కాలనీ కి చెందిన దెబ్బెందల నాగయ్య (కండక్టర్ నాగయ్య) సతీమణి దెబ్బెందుల పద్మ గుండెపోటుతో ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం తెలిసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,భద్రాద్రి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు లేళ్ల వెంకటరెడ్డి నాగయ్య నివాసానికి వెళ్ళి లక్ష్మి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళు లర్పించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలొ వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,ఉద్యమకారుడు వేల్పుల నర్సింహారావు,పోతురాజు నాగరాజు,మోదుగు రామకృష్ణ,మాజీ ఉప సర్పంచ్ దేవరకొండ కిరణ్,మంద సురేష్ పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి గడ్డం రాజయ్య

## మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన కే సారయ్య



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ప్రాంతంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ (ఏఐటియుసి), సిపిఐ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన నాయకుడు గడ్డం రాజయ్య అని ఏఐటీయూసీ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య అన్నారు. గడ్డం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతు వారి స్వగృహం జేకె కాలనీలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సారయ్య మరియు ఏఐటియుసి, సిపిఐ డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేశారు. మృతి చెందిన వార్త తెలుసుకున్న నాయకులు రాజయ్య గృహనికి చెరుకొని రాజయ్య పార్థీవదెహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు, వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య మాట్లాడుతూ దివంగత గడ్డం రాజయ్య ఇల్లందు ఏరియా వర్క్ షాప్ యుందు ఫోర్మేన్ గా విధులు నిర్వహిస్తు ఏఐటియుసి వైపు ఆకర్షితులై నాడు అచ్యూతన్ గారితో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని రాజయ్య కుటుంభం మొత్తం కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం కలిగి ఉండి 21 పిట్ శాఖలో పార్టీ, యునియన్ ఎదుగుదలకు ఎంతగానో కృషి చెసారని రాజయ్య సతిమణి గడ్డం కరుణావతి వారుకూడా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సమితి సబ్యురాలిగా కొనసాగినారని అన్నారు. అంతేకాకుండా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో విద్యుత్ చార్జీల వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించి జైలుకు కూడా వెల్లారని, అలాంటి పోరాట కుటుంబ నేపథ్యాన్ని గుర్తుచెస్తు రాజయ్య చెసిన సెవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మంచాల వేంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, గుడిపెల్లి భాస్కర్,వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, షెక్ వలి, ఆలెం రాఘవేంద్రరావు, పసుపులేటి కోటేశ్వరరావు, ఐలొని,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న బడికల శంకరమ్మ

## ప్రపంచ శాంతి దూత ప్రొఫెసర్ మధు క్రిషన్ చే ప్రదానం



**చుంచుపల్లి ,సూర్య (మేజర్ న్యూస్ ) –** ది అమెరికన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ పీస్ అవార్డు 2024 పురస్కారాల కార్యక్రమం రాజమహేంద్రవరంలోని హొటల్ రివర్ బే నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రపంచ శాంతి దూత ది అమెరికన్ యూనివర్సిటీ ఛాన్సెలర్ ప్రొఫెసర్ డా. మధు క్రిషన్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రపంచ శాంతి, సౌభ్రాతుత్వం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యావేత్తగా, సామాజిక వేత్తగా చేస్తున్నా రోగుల పట్ల చూపిస్తున్న ఆప్యాయతను శ్రద్ధను గుర్తించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు విధులు నిర్వహిస్తున్న నర్సింగ్ ఆఫీసర్ మెడికల్ బడికల శంకరమ్మకు గుడ్ సమరిటన్ అంతర్జాతీయ అవార్డు 2024 అంతర్జాతీయ పురస్కారానిచ్చి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రెక్టర్ ప్రొతిమా, సౌత్ ఇండియన్ పీస్ అంబాసిడర్ డా. అద్దంకి రాజా యోనా, విద్యా వేత్త డా. మహాలక్ష్మి కుమార్ పాల్గొన్నారు.

# నేటి మానవాళి ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద వైద్యమే పరిష్కార మార్గం



## మార్కెట్లో లభిస్తున్న కల్తీ వస్తువులపై అవగాహన కల్పించిన ఐ ఎం సి ప్రతినిధులు

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) :** మారుతున్న జీవనశైలి, కల్తీ వస్తువుల వినియోగం వలన అన్ని వర్గాల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని, వాటికి ఆయుర్వేద ఉత్పత్తుల ద్వారానే పరిష్కారమని ఐ ఎం సి ప్రతినిధులు చల్లోజి శ్రీనివాస్, కటకం నరేష్ తెలిపారు. ఆదివారం స్థానిక జే కే కాలనీలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్, 24 ఏరియాలోని సింగరేణి గ్రౌండ్, మండలంలోని కొమరారం గ్రామంలో ఆయుర్వేదం పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి అవసరాల కోసం మార్కెట్లో ప్రజలు కొనుగోలు చేస్తున్న వస్తువుల వినియోగం వలన తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. మనం తింటున్న ప్రతిదీ కూడా కల్తీ వస్తువులు కావడంతోపాటు కెమికల్స్ కలిగిన వాటిని వాడుతుండటమే దీనికి ప్రధాన కారణమన్నారు. టూత్ పేస్ట్ దగ్గర నుండి మనం వాడుతున్న సబ్బులు, అగర్బత్తి, షాంపూలు, ఉప్పు, చక్కెర, బియ్యం, కూరగాయలు అన్నీ కూడా కల్తిమయం కావడం నిత్యం మనం చూస్తున్నదే. అయినప్పటికీ ఎవరు కూడా ఆరోగ్యంపై దృష్టి పెట్టకపోవడం శోచనీయమన్నారు. సంపాదించిందంతా వేలాది రూపాయలు ఆస్పత్రులకే ఖర్చు చేస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా షుగర్,



బిపి, థైరాయిడ్, ఫైల్స్, సోరియాసిస్, గ్యాస్ ట్రబుల్, గుండె, లివర్, కిడ్నీ, మోకాళ్ళ నొప్పులు తదితర జబ్బులతో నిత్యం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటన్నిటికీ పరిష్కార మార్గంగా 100% ఆయుర్వేదంతో చికిత్సలకు చిరునామాగా ఇంటర్నేషనల్ మార్కెటింగ్ కార్పొరేషన్ (ఐ ఎం సి) కంపెనీ ఉన్నదన్నారు. ఈ కంపెనీలో దాదాపు150 రకాల జబ్బులకు శాశ్వత పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ఇంట్లో వాడుతున్న నిత్యవసర సరుకులు అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతో పాటు వ్యవసాయ రంగానికి సంబంధించిన మందులు, పశువులు, పిల్లలకు అవసరమైన మందులు ఉన్నాయన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని పూర్తి ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఇంట్లో వాడుతున్న కల్తీ వస్తువుల వలన కలుగుతున్న అనర్థాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎంసీ ప్రతినిధులు నాగరాజు, జయంతు, మధు, రాజేష్, రవి, డానియల్, రాజశేఖర్, ప్రసాద్, మాటేటి మధు, చాంద్, కృష్ణ, కిరణ్ తదితరులు ఉన్నారు.

# ఉద్యోగులకు బి.టైప్ క్వార్టర్స్ కౌన్సిలింగ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా జియం కృష్ణయ్య ఆదేశానుసారం ఆదివారం నాడు యస్ ఓ టు జి యం కార్యాలయం లో ఏరియా సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో కొత్తగా అప్లై చేసుకున్న ఉద్యోగులకు వారి వారి అర్హతలను బట్టి బి. టైప్ క్వార్టర్స్ కేటాయించారు. అనంతరం ఎస్వోటు జియం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయ బడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వాటర్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, జూనియర్ అసిస్టెంట్ జి.వీరన్నమరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

# లక్ష్మి చిత్రపటానికి ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నివాళి



## లకావత్ గిరిబాబు కుటుంబ సభ్యులకు పరామర్శ

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని మాచినపేట తండాకు చెందిన లకావత్ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఆమె మరణించిన సమాచారం తెలిసిన వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం మాచిన్న పేటలోని గిరిబాబు నివాసానికి వెళ్లి లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గిరిబాబు కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు,ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు ,లకావత్ లచ్చు నాయక్,రమేష్,సిపిఐ ఎంఎల్ ప్రజాపందా జిల్లా నాయకులు భానోత్ ధర్మ,ఎదులాపురం గోపాల్ రావు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# రాష్ట్రస్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలి - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్) :** ఈనెల 31వ తేదీ నుండి వచ్చే నెల జనవరి 2వ తేదీ వరకు హన్మకొండ, జె.ఎన్.ఎస్ స్టేడియం లో జరుగుతున్నటువంటి సీఎం కప్ అథ్లెటిక్స్ స్టేట్ మీట్ కి సెలెక్ట్ అయినటువంటి న్యూ స్టార్స్ అథ్లెక్స్ క్లబ్ క్రీడాకారులకు భద్రాద్రి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అభినందిం చారు. న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ టీం టీ షర్ట్ ని ఆవిష్కరించి క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా మంచి పతకాలు సాధించాలని గెలిచినా ఓడిన నిత్యం గెలుపు కోసం ప్రయత్నిస్తూనే ఉండాలని క్రీడాకారులకు సూచనలనిచ్చారు. క్రీడాకారులకు ఎల్లప్పుడు తమ సహాయ సహకారాలు ఉంటాయి అలాగే ఏమైనా సమస్యలు వున్నా సరే తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు మాలోత్.నరేష్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు – సిపిఐ పార్టీ చుంచుపల్లి మండల కౌన్సిల్ మెంబర్ ఎండీ.బాబ్జి,కోచ్ మల్లికార్జున రావు, శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్, శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగినది.

సూర్య
www.suryaa.com
సోమవారం 30 డిసెంబర్ 2024

# సింగరేణి మండలంలోని చీమలపాడు పాపకొల్లు రోడ్డు మార్గం పరిశీలించిన కాంగ్రెస్ శ్రేణులు..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్ 29)మండల పరిధిలోని చీమలపాడు నుండి జూలూరుపాడు మండలంలోని పాపకొల్లుకు వెళ్లే రహదారి మార్గాన్ని ఆదివారం స్థానిక నాయకుడు మాలోత్ భావ్ సింగ్,సహకార పరపతి సంఘం డైరెక్టర్ బానోత్ హీరాలాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో భాగమైన జూలూరుపాడు మండలం వెళ్లాలంటే చీమలపాడు గ్రామ ప్రజలకు40 కిలోమీటర్ల దూరం ఉందన్నారు.ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకొని వెళ్లగా ప్రతిపాదిత మార్గాన్ని పరిశీలించాలని ఆదేశించినట్లు తెలిపారు.ఎమ్మెల్యే ఆదేశాలతో చీమలపాడు నుండి పాపకొల్లు వెళ్లేందుకు అటవీ మార్గం గుండా ఉన్న రహదారిని పరిశీలించి, ఎమ్మెల్యేకు వీడియో కాల్ ద్వారా సమాచారాన్ని తెలియజేశామని పేర్కొన్నారు.ఈ మార్గ నిర్మాణం చేపడితే 40 కిలోమీటర్లు ఉన్న చీమలపాడు పాపకొల్లు మధ్య దూరం కేవలం 12 కిలోమీటర్లు మాత్రం పరిమితం అవుతుందన్నారు. మండల ప్రజల సౌకర్యం దృష్టిలో పెట్టుకొని ఈ మార్గాన్ని త్వరితగతిన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజ్మీర వాసు,అజ్మీరా ఈర్యా,కళ్యాణ్,నాగులు, రమేష్,చంద్రగిరి నాగన్న, మూడు సూర్య, బాసు,బాలాజీ,ధారావత్ సురేష్, బానోత్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులంతా కలిసికట్టుగా ఉండాలి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్29) మండలంలోని కాపు కులస్తులు అందరూ కుల అభివృద్ధితో పాటు రాబోయే భవిష్యత్ తరాలకు అన్ని విధాలుగా అండగా ఉండడం కోసం మున్నూరుకాపులంతా కలిసికట్టుగా ఉండాలలి అడహక్ కమిటీ సింగరేణి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు గమిడి నరసింహారావు పిలుపునిచ్చారు.మండల కేంద్రంలోని ఆ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల నివాసంలో ఆదివారం మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ సమాజ శ్రేయస్సును కోరే మున్నూరు కాపుల సంక్షేమానికి,అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని కోరారు.మరి కొద్ది రోజులలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో కార్యదర్శి ముత్యాల సురేష్,కోశాధికారి వాకాటి సురేష్, కమిటీ సభ్యులు పొట్లకాయల రమేష్,తేళ్ల శ్రీనివాసరావు,కప్పెర రంగారావు,పగడాల నాగేశ్వరరావు, వరహారావు,కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం" ప్రాణదానం"తో సమానం

**-మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత**

**-మార్పు స్వచ్ఛంద సంస్థ రక్తదానం శిబిరం విజయవంతం**





**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా బాధిత పిల్లల సహాయం కోసం ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ ప్రభుత్వ పాఠశాల నందు రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. పలు ప్రాంతాల యువత స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని, తలసేమియా బాధితులకు సమయానికి రక్తం ఎక్కించకపోతే ప్రాణాలు పోతాయని అన్నారు. శీతాకాలం సీజన్లో చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో తలసేమియా చిన్నారులు రక్తం లభించక చాలా యిబ్బంది పడుతున్నారని, యువత సామాజిక బాధ్యతతో విరివిగా రక్త దానం చేసి తలసేమియా బాధితుల ప్రాణాలు కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్ రావు, ఆదూరి ప్రేమ్ కుమార్, రవికుమార్, తిరుపతయ్య, మాదినేని నాగరాణి, జి.వి.రోహన్, రఘు, గుడిమెట్ల రాకేష్, బాలరాజు, ప్రశాంత్, మోదుగు నాగరాణి, సురేష్, వాసు, అయ్యప్ప, అభినయ్, నరెందర్, తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

**-: తోట రామాంజనేయులు...**




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, కనీస వేతనాలను వెంటనే అందించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులు వేలాది రూపాయలు కిరాణా దుకాణాల వద్ద కూరగాయలు, కోడిగుడ్ల, అప్పులు తీసుకువచ్చి పిల్లలకు వండి వడ్డించడం జరుగుతాఉన్నదని, ఈ విద్యా సంవత్సరం మొదలైన నాటి నుంచి ఇప్పటివరకు సక్రమంగా బిల్లులు చెల్లించలేదని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి రావాల్సిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేసి కార్మికుల ఖాతాలో జమ చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే వారికిచ్చే అరకొర వేతనాలను కూడా గత ఎనిమిది నెలలుగా పెండింగ్ ఉన్నాయని, వీటిని కూడా జనవరి 5వ తారీఖు లోపు చెల్లించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి గుండె పొంగు మల్లేశం, కార్మికులు కృష్ణకుమారి, నందిని, నాగమణి, శాంతమ్మ, నెల్లూరు కోటమ్మ, నరేష్, లక్ష్మీబాయమ్మ, షేకు కాసింబి, సుగుణ, వీరమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి వితరణ



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి డిసెంబర్29) మండల కేంద్రమైలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయానికి ఖమ్మం పట్టణానికి చెందిన నూతలపాటి నాగేశ్వరరావు 5016 రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.శనివారం ఖమ్మంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి నిర్మాణానికి దేవాలయ కమిటీ సభ్యులకు ప్రముఖ పురోహితులు తిరుమల చార్యుల సమక్షంలో ఈ నగదు అందజేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి,వేములూరి కోటాచారి,రామాచారి,గుండోజు కృష్ణయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్, జిపిఎఫ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

**-పిఆర్టియు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు, వెంటనే మంజూరు చేయాలని పిఆర్టియు ఖమ్మం అర్బన్ మండల అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి రవికిరణ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన పి ఆర్ టి యు సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి.ఆర్టియూ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి ని గెలిపించాలని, అలాగే ప్రతి ఒక్క ఎస్ జి టి కి ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న ఐదు డిఏ లలో కనీసం రెండు డీఏలను సంక్రాంతి కానుకగా ప్రభుత్వం మంజూరు చేయాలని, పిఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేసి ఎస్జిటిలకు ప్రమోషన్లు కల్పించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మండల నాయకులు పారుపల్లి వెంకటేశ్వరరావు ,మలీదు రాములు ,గోపాలస్వామి ,నాగేంద్రబాబు ,రంగారావు ,దర్గయ్య ,వెంకట కుమారి ,నాగేంద్రమ్మ పాల్గొన్నారు.

# ఇండో ఖతర్ కార్యాలయానికి తాళం వేసిన బాధితులు..

**- న్యాయం చేయాలని ఆందోళన..**



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**అభివృద్ధి పేరుతో తమను మోసం చేసిన పోలిశెట్టి.గిరి పై చర్యలు తీసుకోవాలని ఇండో ఖతర్ బాధితులు కొందరు కార్యాలయానికి ఆదివారం తాళం వేశారు.సదరులో ఆలోచన చేసి అమ్మపాలెం,లింగగూడెం గ్రామ రెవిన్యూ పరిధిలో వున్న భూములను కొనుగోలు చేశామని వాటిలో విల్లాలు నిర్మించి అభివృద్ధి చేయకుండ ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు.నిర్మించిన కార్యాలయంలో కూర్చున్న మమ్ములను సిబ్బంది దుర్భాషలాడుతూ బయటకు వెళ్ళాలని వెళ్ళపోతే మీ సంగతి చూస్తమంటూ యాకుబ్ రెడ్డి,మురళీ మమ్ములను బెదిరించారని తమకు న్యాయం చేయాలని స్థానిక ఎస్సై కి పిర్యాదు చేసారు.

# ఐక్యతతో పరిశ్రమను కాపాడుకుందాం...

**-గ్రానైట్ రంగానికి చేయూతనివ్వాలి, -గాయత్రి గ్రానైట్స్ అధినేత ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**



**ఖమ్మం (సూర్య బ్యూరో):** గ్రానైట్ పరిశ్రమలో గ్రానైట్ ట్రేడర్స్ మార్కర్స్ ఓనర్స్ ఇలా అనేక విభాగాల్లో ఉన్నటువంటి సంఘాలు అందరూ కలిసి ఐక్యంగా ఉండి పరిశ్రమను కాపాడుకుందామని గాయత్రీ గ్రానైట్స్ సంస్థల అధినేత రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు.ఆదివారం ది ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ నూతన డైరీ ని, క్యాలెండర్ ను ఆవిష్కరించారు. డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు అసోసియేషన్ అధ్యక్షులు నునావత్ కిషన్ అధ్యక్షత వహించగా, రవిచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తాను రాజకీయంగా ఎంపీ అయినా ,ఇతర ఏ హోదాలో ఉన్న, తాను గ్రానైట్ పరిశ్రమ వల్లే ఈ స్థాయికి వచ్చానని ఎక్కడైనా గర్వంగా చెబుతానని పేర్కొన్నారు. గ్రానైట్ క్వారీ యజమానులు కానీ ,పరిశ్రమల యజమానులు కానీ, ఇతర లారీ ఓనర్లు ,వర్కర్ల దగ్గర నుండి ఈ పరిశ్రమతో ముడిపడి ఉన్న అందరూ కూడా గ్రానైట్ కుటుంబ సభ్యులని ఆయన పేర్కొన్నారు. గ్రానైట్ రంగం ప్రస్తుత పరిస్థితుల్లో బాగా దెబ్బతిన్నదని, ఖమ్మం జిల్లా నుంచి ఎగుమతుల శాతం 100 నుండి 50 శాతానికి పడిపోయిందని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అన్ని విభాగాలకు చెందిన సంఘాలు కలిసికట్టుగా రాజకీయాలకు ,పార్టీలకు అతీతంగా పని చేద్దామని తద్వారా పరిశ్రమను కొన్నాళ్లు కాపాడుకుంటే మళ్లీ మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. నష్టాల ఊబిలో గ్రానైట్ పరిశ్రమ ఉంటే దాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఖచ్చితంగా చేయూతనివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బయటి నుంచి వచ్చి పరిశ్రమలు పెడతామని చెప్పేవారికి కారు చౌకగా భూములు ,సబ్సిడీలు ,అనేక రకాల రాయితీలు ఇస్తున్నారని ,కానీ వారు ఇక్కడ పరిశ్రమ పెడతామని చెప్పి రాయితీలు పొంది ఆశించిన స్థాయిలో పరిశ్రమలు పెట్టడం గాని ఉపాధి కల్పించడం గాని చేయడం లేదన్నారు. కానీ ఖమ్మం జిల్లాలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలు ఎవరికి వారే సొంత పెట్టుబడులు ఆస్తులు కొదవబెట్టి పెట్టుబడులు పెట్టుకొని ఎకరం ,రెండు ఎకరాల్లో ఫ్యాక్టరీలు పెట్టుకొని వ్యాపారం చేస్తున్నారని, గ్రానైట్ పరిశ్రమల్లో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారని గుర్తు చేశారు. సొంతగా ఏర్పాటు చేసుకున్న కుటీర పరిశ్రమల లాంటి ఈ గ్రానైట్ పరిశ్రమల్లో ఎవరు దోపిడీ చేయడం లేదని, స్లాబ్ ప్రకారంగా పన్నులు చెల్లిస్తున్నామని , కానీ కొంతమంది పోలీసులు, మైనింగ్ అధికారులు గ్రానైట్ రంగంలో ఉన్న వారిని దొంగలను చూసినట్లు చూడడం సరైనది కాదని ఆయన అన్నారు. 290, 95 ప్రాంతంలో గ్రానైట్ క్వారీల లీజుకు ఇచ్చే విషయంలో ప్రభుత్వాలు సర్వే చేసి ఏదైనా ల్యాండ్ మార్క్ ప్రకారంగా హద్దులు పెట్టే వారిని దాని ప్రకారంగా క్వారీలు నడుపుకునే వారమని తెలిపారు. కానీ ఇటీవల కాలంలో లీజు తీసుకున్న ప్రాంతంలోనే క్వారీలు నడుపుతున్నప్పటికీ , కొంతమంది అధికారులు క్వారీ యజమానులను ఇబ్బంది పెట్టేలాగా ఈ టి సి నోటీసులు ఇస్తున్నారని, ప్రభుత్వం ఆ నోటీసులను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకరోజు ముందు సర్వే ప్రకారం ఫలానా క్వారీలో తవ్వకాలు సజావుగానే ఉన్నాయని చెప్పిన అధికారులే, ఆ తరువాత అదే క్వారీకి మళ్ళీ నోటీసులు ఇస్తున్నారని ఇది సరైనది కాదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి అంశాల విషయంలో తాను ఇటీవల రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లానని , వేలాదిమందికి ఉపాధి నిచ్చే గ్రానైట్ రంగం ఇబ్బందుల్లో ఉన్న తరుణంలో ప్రభుత్వం చేయూతనివ్వాలని కోరినట్లు పేర్కొన్నారు. డైరీ, క్యాలెండర్ ప్రారంభోత్సవం సందర్భంగా గొప్పగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ పాలకవర్గాన్ని ఆయన అభినందించారు.తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తమ్మినేని సాగర్, సంయుక్త కార్యదర్శి రియాజ్ , ఖమ్మం గ్రానైట్ ట్రేడర్స్ అండ్ మార్కర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు అదాలత్ నరేందర్, గౌరవ అధ్యక్షులు వెంపటి ఉపేందర్, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ, కోశాధికారి ఎం నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు బోర్ల కృష్ణ, షేక్ రహీం, సహాయ కార్యదర్శులు కత్రం శేషగిరి, ఐ . శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు



**మధిర, సూర్య మేజర్ న్యూస్:** మధిర మండల పరిధిలోని మహాదేవ పురం గ్రామంలో పేకాడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు మధిర టౌన్ ఎస్ఐ సంధ్య తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించగా రహస్యంగా పేకాట ఆడు తున్న కనపర్తి నరసయ్య, కనపర్తి నారాయణ, ఎల్లయ్య, జినుగు కృష్ణమూర్తి అను ముగ్గురిని పట్టుకొని వారికి సంబంధించిన మూడు సెల్ ఫోన్స్, మరియు రూ. 1810/- సీజ్ చేసికేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.

# వచ్చేనెల హైద్రాబాద్‌లో బిషప్ కౌన్సిల్ సభ

**-విలేకరుల సమావేశంలో బిషప్ డైరెక్టర్ డాక్టర్ విక్రం పాల్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిషాప్ లు అందరిని ఏకతాటిపై కి తెచ్చేందుకు వచ్చే నెల హైదరాబాద్ లో దైవజనులతో కలిసి పెద్ద ఎత్తున సభ నిర్వహిస్తున్నట్లుతెలంగాణ బిషప్ కౌన్సిల్ డైరెక్టర్ డాక్టర్ విక్రం పాల్ తెలిపారు. ఖమ్మం నగరంలోని ఖానాపురం లో ఉన్న బిషప్ కౌన్సిల్ సంఘ కార్యాలయంలో లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంస్థ డైరెక్టర్, బిషప్ ఆయాతో కలిసి విక్రమ్ పాల్ మాట్లాడారు. బిషప్ కౌన్సిల్ సంస్థ పెట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఖమ్మం,మహబూబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కరీంనగర్ జిల్లాలలో ఇప్పటికే క్రీస్తును ఆరాధించే దైవజనుల కొరకు బిషప్ లు సేవ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా చోట్ల కూడా బిషప్ లను నియమిస్తున్నట్లు తెలిపారు.దానిలో భాగంగా ఆదివారం పలువురు బిషప్ లను డైరెక్టర్ విక్రమ్ పాల్ నియమిస్తూ,వారికి అపాయింట్మెంట్ లెటర్ లు...ఐడి కార్డు లు అందజేశారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ బిషప్ లాజరస్ నాయక్, బిషప్ లు డేవిడ్ రాజు,ఆనందరాజు,ఏసుపాదం, తదితరులు పాల్గొన్నారు

# నల్గొండలో జరిగే సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర ్భంగా ఈ నెల 30వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నల్లగొండలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పిలుపుని చ్చారు. మండల కేంద్రంలోని సిపిఐ కార్యాల యంలో సీపీఐ ముఖ్య నాయకుల సమావేశం సీపీఐ మండల సహాయ కార్యదర్శి జక్కుల రామారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా ఆనంద రావు మాట్లాడుతూ... తెలంగాణ రైతాంగ సాయు ధ పోరాటానికి కేంద్ర బిందువైన ఉమ్మడి నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కళాశాల మైదా నంలో ఉత్సవాల ప్రారంభ సభ జరగనుందని అన్నారు. ఈ సభకు ప్రధాన వక్తలుగా సిపిఐ జాతీయ ప్రధానకార్యదర్శి డి.రాజా, మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంల్ఎల్ఏ కూనంనేని సాంబశివరావు హాజరై ప్రసంగించనున్నారని తెలిపారు. వీరితో పాటు సీపీఐ అనుబంధ ప్రజా సంఘాల రాష్ట్ర, 99 వసంతాలు పూర్తి చేసు కుని శతాబ్దిలోకి అడుగు పెట్టిన సిపిఐ దేశ స్వాతం త్రోద్యమం మొదలు స్వాతంత్రం అనంతరం అంతరాలు లేని సమాజమే లక్ష్యంగా అనేక సమరశీల పోరాటా లను నిర్వహించడం ద్వారా దేశ, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిందన్నారు. శతాబ్ది ఉత్సవాల స్ఫూర్తితో పీడిత, అట్టడుగు వర్గాల ప్రజలకు మరింత చెరువయ్యే విధంగా మండలంలోని ప్రతి పల్లె పల్లెకు, గడప గడపకు సిపిఐ నినాదంతో పునరంకితం కానున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన్ పవన్, సిపిఐ నాయకులు ఏనుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

**-పార్టీ పటిష్టత బూత్ కమిటి అధ్యక్షుల బాధ్యత కీలకం**

**-బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ బీజెపీ ని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడ ంతూ...రాష్ట్ర, జిల్లా కమిటి ఆదేశాల మేరకు మండలం లోని అన్ని బూత్ కమిటీలను నియమించటం జరిగిందని అన్నారు.మండలం లోని పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ సత్తా చాటాలంటే బూత్ కమిటీలు బాధ్యత చాలా కీలకం అన్నారు.స్థానిక సంస్థల నాటికి అన్ని గ్రామాలలో పార్టీ పోటీ చేసే విధంగా సంసిద్ధంగా ఉండాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రతీ గడప కు వెళ్లి వివరించాలని సూచించారు.బూత్ కమిటీల ఏర్పాటు కు సహకరించిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యకుడు కొండపలి శ్రీధర్ రెడ్డి,జిల్లా అధ్యకుడు గల్లా సత్యనారాయణ మండల ఇన్చార్జి తక్కెళ్ళపల్లి నరేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.విలేకరుల సమావేశంలో పార్టీ నాయకులు గెల్లా సాయి,సయ్యద్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# గడ్డం రాజయ్య సేవలు మరువలేనివి

## – కే సారయ్య ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్ ).**

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్(ఎఐటియుసి) సీనియర్ నాయకులు గడ్డం రాజయ్య అనారోగ్యంతో బాధపడుతు వారి స్వగృహం జేకె కాలనీలో మృతి చెం దారు. వారి మృతికి ఎఐటియుసి, సిపిఐ డివిజన్ కమిటీ సంతాపం వ్యక్తం చేశారు. I మృతి చెందిన వార్త తెలుసు కున్న నాయకులు రాజయ్య గృహనికి చెరుకొని రాజయ్య పార్థీవదెహంపై ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సబ్యులు, వర్కర్స్ యునియన్ కేంద్ర కమిటీ డిప్యూటి ప్రధాన కార్యదర్శి కె సారయ్య మాట్లాడుతూ దివంగత గడ్డం రాజయ్య ఇల్లందు ఏరియా వర్క్ షాప్ యుందు ఫోర్మేన్ గా విధులు నిర్వహిస్తు ఎఐటియుసి వైపు ఆకర్షితులై నాడు అచ్యూతన్ తో కలిసి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని రాజయ్య కుటుంభం మొత్తం కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం కలిగి ఉండి 21 పిట్ శాఖలో పార్టీ, యునియన్ ఎదుగుదలకు ఎంతగానో కృషి చెసారని రాజయ్య సతిమణి గడ్డం కరుణావతి వారుకూడా ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర సమితి సబ్యురాలిగా కొనసాగినారు వారు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని



తెలిపారు చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో విద్యుత్ చార్జీల వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించి జైలుకు కూడా వెల్లారని అలాంటి పొరాట కుటుంబ నేపథ్యాన్ని గుర్తుచెస్తు రాజయ్య చెసిన సెవలు కొనియాడారు. ఈకార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బందం నాగయ్య, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మంచాల వేంకటేశ్వర్లు, బొల్లి కొమరయ్య, బొప్పిశెట్టి సత్యనారాయణ, గుడిపెల్లి భాస్కర్,వడ్ల శ్రీనివాస్, బంటు యాదగిరి, షెక్ వలి, ఆలెం రాఘవేంద్రరావు, పసుపులేటి కోటేశ్వరరావు, ఐలొని,శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# బాజీ భౌతిక కాయంపై ఎర్ర జెండా కప్పిన నేతలు!

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

స్థానిక షాపింగ్ హమాలీ,సివిల్ సప్లై హమాలీ సంఘం నేతగా ఉత్తమ కార్మికుడిగా మంచి పేరు తెచ్చుకున్న సీఐటీయూ నేత షేక్ భాజీ ఆదివారం తెల్లవారు జామున గుండె నొప్పి సంభవించి హఠాన్మరణం చెందారు.అట్టి విషయం తెలుసుకున్న సీఐటీయూ రాష్ట్ర సీనియర్ నేత బండి రఘుపతిరెడ్డి,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు కొ లికపోగు సర్వేశ్వరరావు, సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండు రంగారావు,జాజిరి శ్రీనివాస్ లు హుటా హుటీన బాజీ గృహం వద్దకు చేరుకొని ఘనంగా నివాళులర్పించారు. ముందుగా రఘుపతిరెడ్డి బాజీ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ బాజీ మృతి పట్టణ హమాలీ కార్మికుల కార్మి కోద్యమానికి తీరని లోటన్నారు.అనంతరం మోరంపూడి పాండు రంగారావు ఎర్ర గుడ్డ కప్పి మాట్లాడుతూ హమాలీ కార్మికుల ఘోషపై సీఐటీయూ ఆధ్వర్యంలో అలుపెరగని పోరు సలిపిన యోధుడు బాజీ అని అన్నారు.జాజిరి శ్రీనివాస్ సీపీఎం జెండా కప్పి నివాళి అర్పించి మాట్లాడుతూ ప్రజల కోసం సమాజంలో రణం చేసిన సైనికులు కామ్రేడ్లు ప్రజల గుండెలలో



ఎల్లప్పుడూ జీవించే వుంటారని అన్నారు.కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.పార్టీ,సీఐటీయూ కుటుంబానికి అండగా ఉంటుందని కొలికపోగు సర్వేశ్వరరావు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో:– రైతు సంఘం జిల్లా నేత రావుల రాజబాబు,హమాలీలు వలీ, సైదా,వెంకటేశ్వరరావు,బడేమియా, జిలానీ,బుడే,చంద్రం,నభి, రాము, అర్జున్,రాంబాబు,కోటయ్య,మారేశ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోవిందాపురం (ఎ) గ్రామ సీసి రోడ్డు పనులు ప్రారంభం

**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**



మండల పరిధిలోని గోవిం దాపురం ఏ గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆదివారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో విడుదలైన నిధులతో మారుమూల ఉన్న గోవిందాపురం గ్రామానికి సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గ్రామ కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు మహర్దశ రానుందన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలనందిస్తూ, ప్రజారంజక పాలన చేయడం కాంగ్రెస్ కి మాత్రమే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు భాగం పాపారావు, మండల నాయకులు భాగం నాగేశ్వరరావు, ఎన్ఆర్ఐ, భాగం సేవా ఫౌండేషన్ స్థాపకులు భాగం రాకేష్, కావూరి వెంకట్రావు, వడ్డబోయిన నాగేశ్వరరావు, ఇస్రం వినోద్, షేక్ ఫకీర్ సాహెబ్, గుండపనేని రాజేంద్ర బాబు మేదరమెట్ల రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నారపోగుకి నివాళులర్పించిన బీపీ నాయక్

**బోనకల్, సూర్య మేజర్ న్యూస్ ):**

స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన నారపోగు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ముందుకు వెళ్లాలన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అంతోటి వెంకటేశ్వర్లు సిపిఎం గ్రామ కార్యదర్శి ఉప్పర శ్రీను, గాలి రాముడు, అరుణ్, వేణు, భూక్యా రమేష్ నాయక్, గుగులోతు కిషోర్, మంద అశోక్, మంద నాగరాజు తదితరులున్నారు.



# విరమణ అనంతరం ఉద్యోగులు జీవితాన్ని ఆనందంగా గడపాలి

## –ఏరియా జిఎం వీ. కృష్ణయ్య

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**



సెక్యూరిటీ డిపార్టుమెంటు లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న బి.రాందాస్, కే.సుం దర్, జి.వెంకటేశ్వర్లు సెక్యూరిటీ గార్డ్స్ ఉద్యోగ విరమణ అనంతరం తమ శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఏరియా జీఎం వి. కృష్ణయ్య కోరారు. తమ విధి నిర్వహణలో కంపెనీ ఆస్తులను కాపాడి పలువురి మన్నలనను పొందిన సెక్యూరిటీ డిపార్ట్మెంట్ వారి సేవలు మరువలేనివని ఆయన అన్నారు. అనంతరం కృష్ణయ్య వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి.మోహనరావు, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ఆఫీస్ సూపరిడెంట్ రామకృష్ణ, పిట్ కార్యదర్శి దాట్ల వెంకటే శ్వర్లు, యం.డి.అన్వర్ ఇతర అధికారులలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ సమస్యలు

## –పరిష్కరించాలని కోరుతూ ఇల్లందు జీ ఎం వినతి పత్రాన్ని సమర్పించిన సీఐటీయు.

**ఇల్లందు టౌన్,సూర్య( మేజర్ న్యూస్ ).**



సింగరేణి కి సురులు కురిపిస్తున్న కాంట్రాక్టు కార్మికులతో సింగరేణి యాజమాన్యం వెట్టి చాకిరీ చేయి ంచు కోవడం సరికాదని వారికి కనీస వేతనం ఇవ్వాలని, పర్మినెంట్ కార్మికులకు ఇచ్చే ఆసుపత్రి,క్వార్టర్లు, రక్షణ పరికరాలు, ఓటు హక్కు, జాతీయ,పండుగ, ఆర్జిత సెలవులు, జీ ఓ 22 అమలు చేయాలని కోరుతూ ఇల్లందు సీఐటీయూ ఆధ్వర్యంలో జీ ఎం కృష్ణయ్య కు ఆదివారంవినతి పత్రాన్ని అందజేశారు.ఇల్లందు ఎస్ &,పీ సీ లో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు ప్రతీ నెల వేతనాలు సక్రమంగా చెల్లించని కారణంగా రీజనల్ లేబర్ కమిషనర్ కోర్టు లో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బీ మధు కేసు వేశారని దానికి కమిషనర్ కోర్టు సాహితీ మ్యాన్ పవర్ కాంట్రాక్టర్ కు ప్రతి కార్మికుడికి వెయ్యి రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని లేబర్ కమిషనర్ కోర్టు తీర్పు ఇచ్చింది. అట్టి డబ్బులు సదరు కాంట్రాక్టర్ తో ప్రతి గార్డు కు ఇప్పించే విధంగా సింగరేణి చర్యలు తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ,ప్రేమ్, దాసరి మల్లయ్య,రాజేష్,శ్రీనివాస్, ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువులతో అధిక లాభాలు

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**



సేంద్రియ ఎరువుల వాడ కంతో భూసార పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను అందించవచ్చని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (హైదరాబాద్) శ్యాంసుందర్ అన్నారు. మారుతి అగ్రోటెక్ అండ్ ఫెర్టిలైజర్స్ అన్నదాత కంపెనీ 8 వ వార్షికోత్సవం పండితాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రతి ఒక్కరు భూమిని, భూసారాన్ని కాపాడుకోవాలని అందుకు సేంద్రియ ఎరువుల వినియోగంతోనే సాధ్యమవుతుందన్నారు.కంపెనీ చైర్మన్ ఎ. సత్యనారాయణ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడిని సాధించి ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. రైతుల అభ్యున్నతే ప్రథమ కర్తవ్యం గా భావించి వ్యవసాయ రంగంలో నిపుణులైన శాస్త్రవేత్తలతో సేంద్రియ ఎరువులను తయారు చేస్తున్నామని తెలిపారు. అనంతరం నూతన సంవత్సరం క్యాలెండర్లు డైరీలను ఆవిష్కరించారు. పలువురు రైతులను శాలువాల తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎం తమ్మిశెట్టి శ్రీనివాసరావు, ఏబీఎం రాంబాబు, టీం లీడర్లు నాగబాబు, వీరభద్రం, లావణ్య, గోపి, తదితరులు పాల్గొన్నారు.